RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

ఏప్రియల్ : 20 ఆదివారం సంపుటి : 29 సంచిక : 91





2లో

## జగనన్న ఆశయాలతో ముందుకు సాగుదాం...!

- ఎమ్మెల్యే,రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి

## పర్యావరణానికి హాని కలిగించే ఎలక్ట్రానిక్ వ్యర్థాలను నిర్మూలిద్దాం



అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్19):పట్టణంలోని దోర్నాల బస్టాండ్ వద్ద శనివారం నిర్వహించిన " స్వచ్చాంధ్ర " కార్యక్రమంలో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి పాల్గొని మొదటగా ప్రజల చేత ప్రతిజ్ఞ కార్యక్రమం చేయించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ వ్యర్థాలైన పనికిరాని కంప్యూటర్ మానిటర్లు, సిపియూలు, పాత టీవీలు,

2లో

## ప్లాస్టిక్ నిషేధానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి



- స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తుముల

అగ్నిన్యూస్,గిద్దలూరు(ఏప్రిల్19): పర్యావరణాన్ని పరిరక్షించు కుందాం... ఆరోగ్యాన్ని కాపాడుకుందామని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. శనివారం ఉదయం గిద్దలూరు పట్టణంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి నగర పంచాయతీ అధికారులు నిర్వహించిన అవగాహన ర్యాలీలో అధికారులచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలంతా సస్యశ్యామలంగా, ఆరోగ్యవంతంగా ఉండాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని

2లో

# ఉపాధిలో నిలువు దోపిడీ.....

- అధికారి రూటే సపరేటు...
- 300 ఇస్తేనే మస్టర్లపై సంతకాలు...
- ఈ అధికారి మాకు వద్దు అంటున్న ఉపాధి సిబ్బంది
- ఇప్పటికే పలువురు ఇతర ప్రాంతాలకు బదిలీలకు వెళ్లిన వైనం
- అవినీతి ఆరోపణలు ఉన్న అధికారికి అందలం ఎక్కించిన నాయకులు ఎవరు?



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(ఏప్రిల్19): నియోజకవర్గంలో విచిత్ర పరిస్థితులు నెలకొని ఉన్నాయి. వారు తట్ట పట్టరు. మట్టి పనులు ఎలా ఉంటాయో వారికి తెలియదు. కూలి పనులు ఎలా ఉంటాయో వారికి అర్థం కాదు. కానీ కూలి పనులు పై ఉపాధి హామీ పథకంలో బాధ్యతలు నిర్వహిస్తున్న కూలీలపై వారి కష్టార్జితంలో భాగస్వామ్యం పంచుకుంటున్న ఓ అధికారి పనితీరుపై నియోజకవర్గంలోని ఆ మండలంలో ఆ అధికారి పని తీరును పలువురు విమర్శిస్తున్నారు. మొదటి నుండి ఆ అధికారి పనితీరు వివాదాస్పదంగానే మారింది. గతంలో నియోజక వర్గంలోని ఒక మండలంలో బాధ్యతలు నిర్వహించిన అధికారి మరుగుదొడ్ల అవినీతిలో పూర్తి స్థాయిలో కూరుకునిపోయి ఉన్నారు. కానీ నూతన ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే నేనున్నానంటూ అధికారాన్ని చేపట్టారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే తన సత్తా చూపెడుతున్నారు. ఉపాధి హామీ పథకంలో ఉన్న ప్రతి కూలి మస్టర్లలలో నమోదు అయివుంటే 300 చెల్లించవలసిందే అంటూ ఆదేశాలు జారీ చేసి ఉన్నారు.అందుకు అనుగుణంగా తమ సొంత మనుషులను ఏర్పాటు చేసుకొని మండలంలో జరుగుతున్న ఉపాధి పనులకు ఒక కిరణాన్ని పంపి అందులో వెలుగును చూస్తున్నారు. ఆ కిరణం ఆయా ప్రాంతాలలో ఉపాధి పనులు జరుగుతున్న ప్రదేశాలలో హాజరవడమే కాక సంబంధిత క్షేత్ర సహాయకులను కూలీలను పనులకు హాజరైన ప్రతి ఒక్కరు 300 చెల్లించవలసిందే అంటూ అల్టిమేటం జారీ చేసి ఉన్నారని వార్తలు ఆ మండలంలో వినిపిస్తున్నాయి. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన క్షేత్ర సహాయకులు మాత్రం ఇటువంటి అధికారి ఉపాధి హామీ పథకంలో ఇలాగే ఉంటారా అతను బాధ్యతల నుండి తప్పుకుంటేనే బాగుంటుందని ఆలోచనలో ఉన్నారు. పట్టణంలోని గురుకుల పాఠశాల ప్రాంతాలలో అడ్డగోలుగా ఆక్రమణలు చేపట్టిన ప్రదేశాలలో

8లో

## జగనన్న ఆశయాలతో ముందుకు సాగుదాం...!

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(ఏప్రిల్ 19): మన ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో అనేక సంక్షేమ పథకాలను పార్టీలు కులమతాలకు అతీతంగా అందజేశామని ఆ దిశగానే మనం చెప్పడానికి కార్యక్రమాలను ప్రజలకు వివరిద్దామని ఎర్రగొండపాలెం శాసనసభ్యులు రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. శనివారంహైదరాబాద్ లోని కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు లో వైయస్సార్సీపీ ఐటీ వింగ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిలగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ రాష్ట్రంలో సువర్ణ పాలన అందజేసిన ఘనత జగనన్నకు మాత్రమే దక్కుతుందన్నారు. ఆ పాలన కోసం ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజలంతా ఎదురు చూస్తున్నారని ఆయన తెలిపారు. నాయకులుగా తాము ఎంత చేసిన ఐటీ వింగ్ సోషల్ మీడియా ద్వారానే తమకు గుర్తింపు లభిస్తుందని మీ ద్వారానే చేపట్టిన ఏ కార్యక్రమమైనా ప్రజల దరి చేరుతుందన్నారు జగనన్న చేపట్టిన ప్రతి సంక్షేమ పథకం ప్రజల దరి చేరిందంటే అందుకు కారణం మీరు మాత్రమే అన్నారు. జగనన్న బలం బలహీనత కేవలం కార్యకర్తలని నాయకులు గుర్తు చేసుకోవడం లేదని మీ ద్వారానే ఆయన బలోపేతం అవుతున్నారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో నాయకులతో జగనన్నకు పనిలేదని ఆయన కేవలం కార్యకర్తలు మాత్రమే వారి సొంత మనుషులు అన్నారు. నాయకుడు అనేవాడు కార్యకర్తలను నమ్ముకుని ఉంటారని జగనన్న విషయంలో నాయకుడు లేరు కార్యకర్తలులేరని అక్కడ ఉండేది కేవలం జగనన్న శిష్యులు మాత్రమే అన్నారు. అందుకే సోషల్ మీడియా ద్వారా జగనన్న రానున్న రోజులలో అధికారం చేపట్టడం ఖాయమన్నారు. ప్రజలు సైతం అర్థం చేసుకోవాలని మన ప్రభుత్వం గతంలో చేపట్టిన కార్యక్రమాలను గుర్తు చేసుకోవాలని ఆ దిశగా సోషల్ మీడియా ద్వారా ప్రజలకు వివరించాలని చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధి, తద్వారా కలిగిన ఉద్యోగ ఉపాధి అవకాశాల గురించి ఐటీ వింగ్ భవిష్యత్తు కార్యచరణపై ఎలా ముందుకు పోవాలో యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ చర్చించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షుడు దొండేటి నాగేశ్వర్ రెడ్డి,ఐటి ఉద్యోగులు పాల్గొన్నారు.

## పర్యావరణానికి హాని కలిగించే ఎలక్ట్రానిక్ వ్యర్థాలను నిర్మూలిద్దాం

మొదటి పేజి తరువాయి

పనికిరాని ఫ్రిజ్ లు, పనికిరాని వైద్య పరికరాలు, పాడైన ఎల్ఈడి బల్బులు తదితర వస్తువులు ఉన్నవారు వారి వారి పరిధిలో ఉన్న సచివాలయానికి సమాచారం అందించిన వెంటనే మున్సిపల్ సిబ్బంది ఎలక్ట్రానిక్ వ్యర్థాలను తీసుకువెళ్లి ధ్వంసం చేస్తారని పర్యావరణహితం కోరే ప్రతి ఒక్కరు దీనికి సహకరించాలని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలలను సాకారం చేయాలని ఆంధ్రప్రదేశ్ ను స్వచ్ఛ ఆంధ్రగా తీర్చిదిద్దాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నారాయణ రావు, బిజెపి నాయకులు కృష్ణరావు,33 వ వార్డు కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్, కౌన్సిలర్ షేక్షావలి, మెప్మా సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

పంతులు
మెస్
ఆర్టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

## ప్లాస్టిక్ నిషేధానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

మొదటి పేజి తరువాయి

ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చా రన్నారు. ప్లాస్టిక్ వస్తువులు మనకి ఎంత ఉపయోగకరంగా ఉంటాయో అవి ఎక్స్పైర్ అయిపోయిన తర్వాత చాలా ప్రమాదకరమన్నారు. ఒకసారి వినియోగించే ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండాలని, అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయంలో ఇ-వేస్ట్ నివారణకు తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఇ-వేస్ట్ సేకరణ చేసి నిల్వ చేసేందుకు ప్రభుత్వం కేటాయించిన ప్రదేశాల్లో వెయ్యాలని సూచించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో పదివేల జనాభా కంటే ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో ఈ కార్యకలాపాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. ప్రధానంగా పూర్తి స్థాయిలోప్లాస్టిక్ నివారించేందుకు అందరూ సహకరిస్తేనే ఈ స్వర్ణాంధ్ర స్వచంద్ర కార్యక్రమం విజయవంతం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, కమిషనర్ శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, తహసీల్దార్ ఆంజనేయరెడ్డి, గిద్దలూరు పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, పట్టణ కౌన్సిలర్లు చిన్నశ్రీను ,లోక్ రమేష్, బిల్లా రమేష్, బొర్రా రాఘవేంద్ర, గడ్డం అంకిరెడ్డి, కో ఆప్షన్ మెంబర్లు, ప్రజా ప్రతినిధులు, మెప్మా సిబ్బంది, నగర పంచాయతీ సిబ్బంది, రెవెన్యూ ఇన్స్పెక్టర్ టపా వలి తదితరులు పాల్గొన్నారు.

## హనుమంత వాహన సేవలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అన్నా కుటుంబం



అగ్ని న్యూస్,మార్కాపురం(ఏప్రిల్ 19) : మార్కాపురం ఇల వేల్పు శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం ఉదయం హనుమంతుని వాహన సేవ నిర్వహించారు.ఈ సేవ లో గిద్దలూరు మాజీ శాసనసభ్యులు,మార్కాపురం వైఎస్సార్సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు ధర్మపత్ని దుర్గా కుమారి,తనయుడు అన్నా కృష్ణ చైతన్య ధర్మపత్ని అనూష, కుమార్తె సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## డిల్లీ లో సిఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు



(అగ్ని ప్రతినిధి, న్యూఢిల్లీ)నేడు పుట్టినరోజు జరుపుకుంటున్న ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు, 75 వ జన్మదినోత్సవం సందర్భంగా న్యూఢిల్లీ లో వేడుకలు నిర్వహించారు. విదేశీ పర్యటన నుంచి సిఎం దంపతులు శనివారం ఢిల్లీ చేరినారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ని మర్యాద పూర్వకంగా కలిసి కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఇతర టీడీపీ పార్లమెంట్ సభ్యులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, కేక్ కట్ చేయించారు.

## స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ ప్రారంభించిన కలెక్టర్



అగ్నిన్యూస్,ఒంగోలు(ఏప్రిల్19): పట్టణం నందు నగరపాలక సంస్థ ఏర్పాటు చేసిన స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పివిఆర్ బాయ్స్ హై స్కూల్ నుండి కొత్త మార్కెట్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఈ వేస్టేజ్ సెంటర్ ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్పెషల్ ఆఫీసర్ సురేష్, జిల్లా కలెక్టర్ అన్సారియా, స్థానిక శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ తో పాటు ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, ఒంగోలు నగర కమిషనర్ వెంకటేశ్వరరావు, మేయర్ గంగాడ సుజాత, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వైద్యశాలలో అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన



అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్19): అగ్నిమాపక వారోత్సవాల లో భాగంగా మార్కాపురం లోని కంభం రోడ్డు నందు గల ప్రజా వైద్యశాల నందు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా హాస్పిటల్ నందు జరుగు అగ్ని ప్రమాదాల గురించి వారికి అవగాహన కల్పించి, అవి జరగకుండా ముందు జాగ్రత్త చర్యలను వారికి సూచించడం జరిగింది. ఒకవేళ అనుకోకుండా ఏదైనా అగ్ని ప్రమాదం జరిగినప్పుడు హాస్పిటల్ నందు ఉన్న వృద్ధులను, పిల్లలను, రోగులను సురక్షిత ప్రదేశానికి ఎలా తీసుకురావాలో అనేక రకాల రెస్క్యూ మెథడ్స్ ను హాస్పిటల్ సిబ్బందికి మాక్ డ్రిల్ ద్వారా వారికి చేసి చూపించడం జరిగింది. ఎలక్ట్రికల్ ఫైర్స్ జరగకుండా ఏజాగ్రత్త చర్యలు పాటించాలో వారికి తెలియజేయడం జరిగింది. అగ్ని మాపకాలను ఏవిధంగా వాడాలో వారికి చూపించి, తదుపరి వారికి పాంప్లెట్స్ ను పంచడం జరిగింది. ఈ కార్యక్రమం నందు ప్రజా వైద్యశాల గౌరవ డాక్టర్.లక్ష్మీ రెడ్డి, హాస్పిటల్స్ సిబ్బంది, మార్కాపురం అగ్నిమాపక అధికారి రేగల గడ్డరామకృష్ణ, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

## గిద్దలూరు లో కార్డెన్ సెర్చ్



అగ్నిన్యూస్,గిద్దలూరు(ఏప్రిల్19): గిద్దలూరు పట్టణంలోని అర్బన్ కాలనీలో శనివారం పోలీసుల ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ తనిఖీలలో సరైన పత్రాలు లేని 11 ద్విచక్ర వాహనాలను స్వాధీన పరచుకున్నారు. అనంతరం పోలీస్ సిబ్బందితో కవాతు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అర్బన్ సీఐ సురేష్, రూరల్ సీఐ రామకోటయ్య, గిద్దలూరు ,రాచర్ల, కొమరోలు ఎస్సై లు పాల్గొన్నారు.

## చిన్నారుల ఆరోగ్యంతో అంగన్వాడీల చెలగాటం: రమేష్




అగ్నిన్యూస్,గిద్దలూరు(ఏప్రిల్19): పట్టణంలోని కొంగళవిడు రోడ్డు లోని కోడ్-12 బాలసరస్వతి అంగన్వాడి కేంద్రంలో మురిగిపోయిన దుర్వాసన వస్తున్న కోడిగుడ్లను చిన్నారులకు అందిస్తూ అభం శుభం ఎరుగని చిన్న పిల్లల ఆరోగ్యంతో అంగన్ వాడి సిబ్బంది చలగాటం ఆడుతున్నారు.ఇది గమనించిన 7వ వార్డు కౌన్సిలర్ బిల్లా జయలక్ష్మి భర్త బిల్లా రమేష్ అంగన్వాడి వర్కర్స్ ను ప్రశ్నించగా పొంతన లేని సమాధానం చెబుతూ ఎండాకాలం అన్నప్పుడు గుడ్లు మురిగిపోకుండా ఉంటాయా, ఈ ప్రశ్నలు మమ్మల్ని కాదు అడగవలసింది గుడ్లు సప్లై చేసే కాంట్రాక్టర్ని అడగండి అంటూ మురిగిపోయిన కొన్ని గుడ్లను పడేశారు. టిడిపి నాయకుడు బిల్లా రమేష్ మాట్లాడుతూ ఎవరు ప్రశ్నించకుంటే ఇవే గుడ్లను చిన్న పిల్లలకు ఇచ్చేవారని, చిన్న పిల్లలకు ఇలాంటి మురిగిపోయిన గుడ్లను ఇస్తే పిల్లలకు ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది ఇప్పటికైనా అధికారుల స్పందించి గుడ్లు సరఫరా చేసే కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## అరుణోదయ విద్యార్థికి వాస్కులర్ సర్జరీలో మాస్టర్స్ డిగ్రీ



అగ్నిన్యూస్,గిద్దలూరు(ఏప్రిల్19): పట్టణంలోని అరుణోదయ పూర్వ విద్యార్థి దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన న్యూఢిల్లీలోని గురుగావ్ శ్రీ వేదాంత మెడిసిటీ యూనివర్సిటీలో వాస్కులర్ సర్జరీ మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేసిన సందర్భంగా పూర్వ విద్యార్థి కందుల వెంకట తేజారెడ్డిని అరుణోదయ కరస్పాండెంట్ జింక చంద్రశేఖర్ విద్యార్థి సత్కరించి అభినందనలు తెలిపారు. చిన్ననాటి నుండి అత్యున్నత ప్రమాణాలు కలిగిన విద్యాసంస్థల్లో తమ పిల్లలను చేర్చి తగిన ప్రోత్సాహాన్ని అందించి గొప్ప వైద్యునిగా తీర్చిదిద్దిన తల్లిదండ్రులు కందుల వెంకటరమణారెడ్డి, పిడతల సుభాషిణి లను చంద్రశేఖర్ ప్రశంసించారు. విద్యార్థి వెంకట తేజారెడ్డి మాట్లాడుతూ మా చిన్నప్పటి నుండి అత్యున్నత విద్యా ప్రమాణాలతో విద్యాబుద్ధులు నేర్పిన అరుణోదయ స్కూల్ యాజమాన్యం ,ఉపాధ్యాయులకు ఉపాధ్యాయిని లకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రత్యేక పూజలలో పాల్గొన్న చేకూరి






అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(ఏప్రిల్19): మండలంలోని వెంకటాద్రిపాలెం గ్రామంలో వెలిసిన చెన్నకేశవ స్వామి ఆలయంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఏఎంసీ చైర్మన్ చేకూరి సుబ్బారావు ప్రత్యేక పూజలు నిర్వహించారు.. పురాతన కాలం నుండి వెలసిన చెన్నకేశవ స్వామి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా హాజరైన ఆయనకు పూజారులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు స్థానిక నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్( ఆవోపా) ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్19):మార్కాపురంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలను పురస్క రించుకొని ఆవోప వారి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. 2017 వ సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం 1000 మంది పైగా భక్తులకు గరుడ వాహన సేవ రోజు దాతల సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రెసిడెంట్ అన్న ప్రసాద వితరణ కమిటీ కన్వీనర్ చీదెళ్ళ లక్ష్మణరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమం తో పాటు రథసప్తమి రోజు సాయంత్రం అల్పాహారాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా గాంధీ జయంతిని పురస్కరించుకొని మూడు మండలాల పరిధిలో వ్యాసరచన పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు ఇస్తూ ప్రోత్సహిస్తున్నామని, ఈ విధంగా సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. అదేవిధంగా దుప్పట్ల పంపిణీ కార్యక్రమం, చీరల పంపిణీ కార్యక్రమం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ గుడిపాటి వెంకట సుబ్రహ్మణ్యం, ట్రెజరర పెరుమళ్ళ కోటి మోహన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ చిన్న మనకొండ వెంకట సుబ్బారావు, కార్యవర్గ సభ్యులు రామ సుబ్బారావు, రామకృష్ణ, రామారావు, కేశవరావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## చందన అలంకరణలో చెన్నకేశవ స్వామివారు



అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్19): శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో పట్టణ, పరిసరప్రాంతాల్లోని ప్రజలు సుఖశాంతులతో చల్లగా ఉండాలని శ్రీ చెన్నకేశవ స్వామి వారికి చందనంతో అద్ది అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏట జరిగే బ్రహ్మోత్సవాలలో స్వామి వారికి చందనోత్సవం చేయడం పురాతన కాలం నుండి ఆనవాయితీగా వస్తుందని తెలిపిన దేవస్థాన ప్రథమ అర్చకులు తెలిపారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy








అగ్ని న్యూస్

అగ్నిన్యూస్,పెద్దారవీడు(ఏప్రిల్19): రాష్ట్ర ఆర్థిక రాజధానిగా పేరొందిన విశాఖ నగరంలోని రుషికొండ ప్రాంతంలో ఎకరం కేవలం 99 పైసల చొప్పున టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) కు 21.16 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం అప్పనంగా అప్పగించడం దారుణం అని జిల్లా ఇంటలెక్చువల్ అధ్యక్షులు అంగిరేకుల ఆదినారాయణ ఖండించారు.శనివారం పెద్దారవీడు మండలం గొబ్బూరు గ్రామంలో ఆయన మాట్లాడుతూ రుషికొండలో భూమి విలువ రాష్ట్ర రిజిస్ట్రేషన్ శాఖ రేట్ల ప్రకారం ఒక చదరపు గజం రూ.30 వేలు ప్రతి ప్రతిపదికంగా తీసుకున్న ఒక ఎకరం సుమారు రూ.15 కోట్లు- అంటే, ఇచ్చిన 21.16 ఎకరాల భూమి సుమారు రూ. 320 కోట్లకు మించి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం 2012లో జారీ చేసిన (జీవోఎంఎస్ 371 రెవెన్యూ) ప్రకారం ప్రభుత్వ భూములను ప్రైవేటు సంస్థలకు ఇవ్వరాదు. 2జీ స్పెక్ట్రమ్ కేసులో, ఇతర కేసుల్లో ప్రభుత్వ భూముల వంటి ప్రకృతి వనరుల విషయంలో ప్రభుత్వం ప్రజల ట్రస్ట్ గా మాత్రమే వ్యవహరించాలని, ఆ భూములను ప్రజా ప్రయోజనాలకు మాత్రమే ఉపయోగించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేట్ సంస్థలకు మార్కెట్ ధర కన్నా తక్కువకు ఇవ్వకూడదని సుప్రీంకోర్టు స్పష్టంగా ఆదేశాలు ఇచ్చిన విషయం అందరికీ తెలిసిందే! కనుక రాష్ట్ర ప్రభుత్వం విధానాలనే గాక సుప్రీంకోర్టు ఉత్తర్వులను కూడా టిడిపి కూటమి సర్కారు ఉల్లంఘించినట్లు తేటతెల్లమవుతుంది. ఒక 2024 ఏడాదిలో టిసిఎస్ కు రూ.62,165 కోట్ల లాభం గడించగా అటువంటి కంపెనీకి 99 పైసల లీజుకు విలువైన ప్రభుత్వ భూమిని ముట్టజెప్పడం హాస్యాస్పందం. ప్రైవేట్ కంపెనీలు ఉద్యోగాల కల్పనలో రిజర్వేషన్లు అమలు చేయవు. పైగా గతంలో చాలా కంపెనీల యాజమాన్యాలు పెట్టుబడులు పెడతామని ఉద్యోగాలు ఇస్తామని హామీలు ఇచ్చి చౌకగా ప్రభుత్వ భూములు తీసుకున్నారే తప్ప యువతకు ఉద్యోగాలు కల్పించలేదు. భూములు ప్రైవేట్ కంపెనీల ఆధీనంలోనే ఉండడమే గాక వాటిని బ్యాంకులో కుదువబెట్టి భారీగా రుణాలు తీసుకొని వాటిని ఎగ్గోట్టిన ఉదాంతాలుఎన్నో ఉన్నాయి. ఉదాహరణకు అనంతపురం లేపాక్షి మొదలు, శ్రీకాకుళం జిల్లా థర్మల్ కేంద్రాల వరకు వేల ఎకరాలు భూములు కార్పొరేట్ కంపెనీల కబంధహస్తాల్లో ఉన్నాయి. వందల వేల ఎకరాలను సంపన్నులకు కట్టబెట్టే ప్రభుత్వ పెద్దలు ఒక సెంటు జాగా కూడా పేదలకు ఇవ్వరు. పడావు భూముల్లో గుడిసెలు వేసుకుంటే వాటిని కూల్చి అరెస్టు చేయమని, లాఠీలకు పని చెప్పమని పోలీసులను పంపుతారు. ప్రజల సొత్తును, ప్రకృతి సంపదను అధికారంలో ఉన్నవారు కూటమి పెద్దలకు కట్టబెట్టే పనిలో ఉన్నారు.సామాజిక న్యాయం దెబ్బతింటుంది. కారు చౌకగా భూములు అనుచితమైన రాయితీలు ఇవ్వడం చట్టాలను సడలించే విధానాలతో వచ్చే పెట్టుబడులు రాష్ట్రానికి గాని ప్రజలకు గాని దీర్ఘకాలికమైన ప్రయోజనాలు కలిగించవు. టిసిఎస్ కు విశాఖలో 12 వేల ఉద్యోగాలు కల్పిస్తామన్న ప్రస్తుతం అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఇతర ఐటీ కంపెనీలతో పాటు ఉద్యోగుల సంఖ్య తగ్గించే దిశలో ఆ కంపెనీ కూడా ఉంది. ఈ విషయాలన్నిటిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం టిసిఎస్ విషయంలో తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి ఋషికొండలోని ప్రభుత్వ భూమిని ప్రజాప్రయోజనాల కోసం ఉపయోగించడం విజ్ఞతగా ఉంటుందని ఎద్దేవా చేశారు.

## ఉపాధి హామీ పనులు పరిశీలించిన ఎంపిడిఓ



అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్19): మండలంలోని మన్నెంవారిపల్లి లో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను ఎంపీడీవో శ్రీనివాసులు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కూలీలతో మాట్లాడారు. నిర్దేశించిన మేరకు పని చేసి అధిక వేతనం పొందాలని సూచించారు. పని ప్రదేశం వద్ద త్రాగునీరు ఏర్పాటు చేయాలని మేట్లకు సూచించారు.

## గాలి వాన వల్ల నష్టపోయిన రైతుకు తక్షణ పరిహారం చెల్లించేందుకు చర్యలు

– ఎమ్మెల్యే ముత్తుముల



అగ్ని న్యూస్,గిద్దలూరు (ఏప్రిల్ 19):

గిద్దలూరు మండలం బురుజుపల్లె గ్రామంలో కురిసిన గాలి,వానల తో అరటి తోట తీవ్రంగా నష్టపోయిన విషయాన్ని తెలుసుకున్న గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి తెలుగుదేశం పార్టీ గిద్దలూరు మండల అధ్యక్షులు మార్తల సుబ్బారెడ్డి ఏ ఏం సి వైస్ చైర్మన్ ఓబుళరెడ్డితో కలిసి నష్టపోయిన రైతు షేక్ మాదార్ వలి తోటను సందర్శించారు.

## కుట్టు మిషన్ శిక్షణ ను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి



ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

అగ్నిన్యూస్,కొనకనమిట్ల (ఏప్రిల్19):ప్రభుత్వం అందిస్తున్న కుట్టు మిషన్ శిక్షణ ను మహిళలు సద్వినియోగం చేసుకుని కుట్టు మిషన్ లో శిక్షణ తీసుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తెలిపారు.కొనకనమిట్ల మండలం గొట్లగట్టు సర్పంచ్ పెరికె సుఖదేవ్ ( బూన్ ) అధ్యక్షతన జరిగిన కుట్టు మిషన్ శిక్షణ ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారనీ, ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తున్నారన్నారు. గొట్లగట్టు అభివృద్ధికి కృషి చేస్తున్నామనీ అందులో భాగంగానే జూనియర్ కాలేజీ మంజూరు చేయించామనీ, రైతులు సహకరిస్తే రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటు చేసుకోవచ్చునని దీనివల్ల ఎంతోమంది కి ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు

## ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :




## రథోత్సవంలో భక్తులను ఇబ్బందులకు గురి చేసేవారిపై కఠిన చర్యలు

– డ్రోన్ కెమెరాలతో నిరంతర పర్యవేక్షిస్తాం

– సిఐ పి సుబ్బారావు

అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్19):శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు జరుగుతున్న సందర్భముగా పట్టణంలో డ్రోన్ కెమెరాల పర్యవేక్షణలో ప్రత్యేక దృష్టి పెట్టామని ప్రయోజనాలు సీఐ సుబ్బారావు తెలిపారు.రథోత్సవం సందర్భముగా వచ్చే భక్తులను మద్యం, మత్తు పదార్థాలు సేవించి భక్తులను ఇబ్బందులకు గురిచేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని మద్యం బాబులకి హెచ్చరికలు జారీ చేశారు.ఎలక్ట్రికల్ ప్రభలు నిర్వహిస్తున్న సమయంలో ఎటువంటి గొడవలు జరగకుండా ప్రత్యేక నిఘా ఉంచామన్నారు.ఎవరైనా గొడవలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు కేసులు నమోదు చేస్తామని సూచించారు.నాలుగు మాడవీధులలో పూర్తిగా ట్రాఫిక్ ను నిలిపివేస్తూ వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వన్ వే ద్వారా ట్రాఫిక్ ను నియంత్రిస్తామని సిఐ సుబ్బారావు తెలిపారు.

## ఉపాధ్యాయుడి పాత్ర చిరస్మరణీయం



అగ్నిన్యూస్,పెద్దారవీడు(ఏప్రిల్19):ప్రతి విద్యార్థి జీవితంలో ఉపాధ్యాయుడు పాత్ర చిరస్మరణీయంగా మిగిలిపోతుందని మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసులు అన్నారు. పెద్దారవీడు మండలం బీ.చెర్లోపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు ఇమ్మడిశెట్టి సాంబశివరావు పదవి విరమణ కార్యక్రమం శనివారం కళాశాలలో ప్రధానో ఉపాధ్యాయులు రత్న శంకర్ నాయక్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. సాంబశివరావు లావణ్య దంపతులను అధ్యాపకులు విద్యార్థులు ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. సాంబశివరావు అందించిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రధానోపాధ్యాయులు రత్న శంకర్ నాయక్ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పదని ఉద్యోగ నిర్వహణలో ఆయన చేసిన సేవలు పేరు ప్రఖ్యాతలు తీసుకొస్తాయన్నారు. అన్ని ప్రభుత్వ ఉద్యోగాల కంటే ఉపాధ్యాయ వృత్తి చాలా కష్టతరంతో కూడుకుందని చెప్పారు. సర్వీసు మొత్తంలో అత్యంత తక్కువ సెలవులు ఉపయోగించిన ఉపాధ్యాయులుగా అందరి మన్ననలు పొందిన వ్యక్తి అని పరి ప్రత్యేకతగా ప్రశంసించారు. అనంతరం గ్రామ సర్పంచి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు దిశ నిర్దేశం చేయడంలో కీలకంగా ఉపాధ్యాయుడు ఉంటారన్నారు. పదవి విరమణ పొందినప్పటికీ వ్యకగతంగా సాంబశివరావు తన అనుభవాలను గురుకులానికి అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఉపాధ్యాయులు బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఉన్నత విద్యాసేవ అంటే చిట్ట చివరి క్షణం వరకు తరగతి గదిలో బోధన చేయడమే ఆ విషయంలో 100% విజయం సాధించాలని సభలో ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయభాస్కర్ రెడ్డి. శ్రీరాములు. స్వప్న. పిడిదేవి భాయ్. ఉపాధ్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## టీటీడీలో అన్యమతస్తులపై చర్యలు ప్రారంభం

## బదిలీ చేస్తూ తొలి ఉత్తర్వులు జారీ

(అగ్ని ప్రతినిధి , తిరుపతి )

తిరుమల తిరుపతి దేవస్థానంలో అన్యమత ఉద్యోగులు లేకుండా చూస్తామని ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కొన్ని రోజుల క్రితం చెప్పారు.ఆ మాట ప్రకారం.. అన్యమత ఉద్యోగులపై టీటీడీ తొలిసారి చర్యలు ప్రారంభించింది. ఉద్యోగుల వివరాలు చెక్ చేసి బదిలీ పర్వం మొదలుపెట్టింది. టీటీడీలో ఇక అన్యమతస్తులు కనిపించరని స్పష్టమవుతోంది. ఏపీ సీఎం చంద్రబాబు, క్యాబినెట్ ఇటీవల తీసుకున్న నిర్ణయం ప్రకారం టీటీడీలో, తిరుమల ఆలయంలో ఇతర మతాలకు చెందిన వారు ఉండకూడదు. వారిని వేరే శాఖలకు బదిలీ చేసే ప్రక్రియ మొదలైంది. ఈ జీవో విధానాన్ని రాష్ట్ర ప్రజలు పలువురు అభినందించారు.



## శభాష్.... ప్రేమ్ కుమార్

బంగారు పతక విజేతకు వెల్లువెత్తిన అభినందనలు

హృదయ పూర్వక అభినందనలు తెలిపిన వి.సి, రిజిస్ట్రార్

అగ్నిన్యూస్,ఒంగోలు(ఏప్రిల్19):అఖిల భారత స్థాయిలో జరిగిన ఏ.ఐ.యూ పెన్ కాక్ సిలాట్ పోటీలలో ఆంధ్ర కేసరి యూనివర్శిటీ తరుపున పాల్గొని బంగారు పతకాన్ని కైవసం చేసుకున్న ఏ.కే.యూ క్రీడాకారుడు కే.ప్రేమ్ కుమార్ కు ఆంధ్ర కేసరి యూనివర్శిటీ నందు శనివారం అభినందనలు వెల్లువెత్తాయి.తనకు గల సహజమైన ఆట ద్వారా క్రీడా నైపుణ్యాన్ని అత్యుత్తమ శైలిలో ప్రదర్శించి బంగారు పతకాన్ని కైవసం చేసుకున్న ప్రేమ్ కుమార్ స్థానిక ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఐ.దేవీ వర ప్రసాద్ తో కలిసి ఆంధ్ర కేసరి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి హరిబాబు తదితరులను స్వయంగా కలుసుకొని తాను సాధించిన బంగారు పతకాన్ని అందజేశారు. తొలి సంవత్సరం, తొలి ప్రయత్నం లోనే ఆంధ్ర కేసరి యూనివర్శిటీ కి చెందిన క్రీడాకారుడు ప్రేమ్ కుమార్ అఖిల భారత స్థాయిలో ఏ.కే.యూ కీర్తి ప్రతిష్టలను ఇనుమడింప జేయడం పట్ల ఆంధ్ర కేసరి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.హరిబాబు తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ " శభాష్ ప్రేమ్ కుమార్ " అంటూ ప్రత్యేక అభినందనలు తెలిపారు.భవిష్యత్ లో ప్రేమ్ కుమార్ ఇంకా బాగా రాణించి భారతావని గర్వించదగిన స్థాయిలో అంతర్జాతీయ స్థాయిలో మంచి పేరు ప్రఖ్యాతులు గడించాలని ఈ సందర్భంగా వి.సి, రిజిస్ట్రార్ తదితరులు ఆకాంక్షించారు.తొలి సంవత్సరం లోనే వివిధ క్రీడలలో ఆంధ్ర కేసరి యూనివర్శిటీ తరుపున ప్రాతినిధ్యం వహించి దేశ స్థాయిలో బంగారు, కాంస్య, రజత పతకాలు సాధించడంలో కీలక పాత్ర పోషించడంతో పాటు అందుకు అనుగుణంగా అహర్నిశలు శ్రమించిన ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ దేవీ వర ప్రసాద్, అధ్యాపకుడు అడపాల వెంకటేశ్వర్లు, ఏ.కే.యూ టీము సెలక్షన్ కమిటీ సభ్యులు గంటా సాయి సురేష్, వివిధ ఆటల కోచ్ లు, టీము మేనేజర్లు, ఈ క్రీడాకారులకు అన్ని విధాలా సహకరించిన బోధన బోధనేతర సిబ్బందిని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఉప కులపతి ప్రొఫెసర్ మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు తదితరులు అభినందించారు.పెన్ కాక్ సిలాట్ బంగారు పతక విజేత కే.ప్రేమ్ కుమార్ ను ఆంధ్ర కేసరి యూనివర్శిటీ సిడిసి డీన్ అండ్ డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ ప్రొఫెసర్ జి.సోమశేఖర, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఐ. దేవీ వర ప్రసాద్, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం అధ్యాపకుడు అడపాల. వెంకటేశ్వర్లు, ఏ.కే.యూ టీమ్ సెలక్షన్ కమిటీ సభ్యులు జి.సాయి సురేష్ , పెన్ కాక్ సిలాట్ సౌత్ జోన్ సెక్రటరీ పి.మనోజ్ సాయి, కోచ్ పి.వంశీ తోబాటు ఆంధ్ర కేసరి యూనివర్శిటీకి చెందిన బోధన, బోధనేతర సిబ్బంది, తోటి విద్యార్థులు ముఖ్యంగా డిపార్టుమెంటు ఆఫ్ ఫిజికల్. ఎడ్యుకేషన్ విభాగం విద్యా ర్థినీ విద్యార్థులు బంగారు పతక విజేత ప్రేమ్ కుమార్ కు మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy



# విశ్రాంత ఉపాధ్యాయుల సేవలు ఆదర్శవంతం

యంఇఓలు యర్రగొండపాలెం

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(ఏప్రిల్19):మండలంలోని యంపిపియస్ యర్రగొండపాలెం (మెయిన్) పాఠశాల ఉపాధ్యాయులు అన్నంరాజు మురళీకృష్ణ, డియంయస్ బిసి పాఠశాల ఉపాధ్యాయులు శంకర్ రెడ్డి , సీనియర్ రికార్డు అసిస్టెంట్ బ్రహ్మయ్య లు గత సంవత్సరంలో రిటైర్డ్ కావటం జరిగింది.వారు రిటైర్మెంట్ సందర్భంగా యంఇఓ కార్యాలయంలో  ఒక మంచి పని చేయాలనే సత్సంకల్పంతో రిటైర్డ్ హెచ్ యం మురళి సార్ యం ఆర్ సి కి కొత్త తలుపుతో పాటు కిటికీల రిపేర్ కోసం ?10000 యివ్వడం జరిగింది.అలాగే రిటైర్డ్ టీచర్ శంకర్ రెడ్డి పెద్ద బ్రహ్మయ్య లు కలసి ?10000 విలువైన 25 కుర్చీలు యం ఆర్ సి కి బహుకరించారనీ యంఇఓ ఆంజనేయులు తెలిపారు.వారు పనిచేసిన కాలంలో కూడా ఉన్నత విలువలతో ఎంతో ఆదర్శవంతంగా వుండేవారనీ , ఇపుడు కూడా ఈవిధంగా అందరికీ ఆదర్శంగా నిలిచారనీ యంఇఓ ఆంజనేయులు వారి సేవలను కొనియాడారు. ఉపాధ్యాయులందరూ  సమాజానికి దిక్సూచి వంటి వారనీ సేవాభావం తో పనిచేస్తున్న పాఠశాలలలో మంచి కార్యక్రమాలు నిర్వర్తించవచ్చనీ , మనల్ని చూసి మన పాఠశాలలలో పిల్లలు మంచి పౌరులుగా మారే అవకాశం వుంటుందనీ వారికి మార్గదర్శకులుగా నిలవాలనీ పిలుపునిచ్చారు.మరో యంఇఓ మల్లూ నాయక్ మాట్లాడుతూ ఎన్ని రోజులు పనిచేసినా మంచి పనులను చేసిన వారినే గుర్తు పెట్టుకుంటారనీ ఈ ఉపాధ్యాయులు అందరికీ ఆదర్శమనీ వీరిని చూసి ఇంకొంత మంది వారి వారికి తోచిన విధంగా వారి పాఠశాలలు , కార్యాలయా లలో మంచి పనులు చేయుటకు ఒక మంచి ప్రేరణగా నిలిచారనీ అన్నారు.యంఇఓలు ఇరువురూ కూడా మురళీ కృష్ణ,శంకర్ రెడ్డి, బ్రహ్మయ్య ల సేవలు కొనియాడి అభినందించారు.ఈ కార్యక్రమంలో యంఇఓలతో పాటు ఉపాధ్యాయులు యం శ్రీకాంత్, సిఆర్ యంటీ కోటేశ్వరరావు లతో పాటు ఉపాధ్యాయులు ఇతర సిబ్బంది పాల్గొని వారిని అభినందించారు.

# మే 10న జాతీయ లోక్ అదాలత్



అగ్నిన్యూస్,గిద్దలూరు(ఏప్రిల్19):

మే 10న జరగబోయే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకునేలా చర్యలు చేపట్టాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ.ఓంకార్ తెలిపారు. శనివారం గిద్దలూరు కోర్టు ఆవరణలో జరిగిన సమీక్ష సమావేశంలో జడ్జి వ రాట్లాడుతూ మే 10 వ తేదీన జరగబోయే జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు రాజీ చేయటానికిచర్యలు తీసుకోవాలని, బ్యాంక్ లు, రెవెన్యూ, మున్సిపల్, టెలిఫోన్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.



# టిడిపి సభ్యత్వ నమోదు కార్డులు పంపిణీ



అగ్నిన్యూస్,గిద్దలూరు(ఏప్రిల్19):

గిద్దలూరు పట్టణంలోని నల్లబండ బజార్ 18వ వార్డు టీడీపీ ఇన్చార్జి బొంత లక్ష్మీదేవి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి సభ్యత్వం నమోదు చేసుకున్న వారికి శనివారం సభ్యత్వ నమోదు కార్యక్రమం ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బొంతా లక్ష్మీదేవి మాట్లాడుతూ ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్డులు పంపిణీ చేయడం జరిగిందని గిద్దలూరు నియోజకవర్గం అభివృద్ధి పథంలోకి దూసుకుని వెళ్తుందని కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా ఎల్లవేళలా అందుబాటులో ఉండే నాయకుడు మన అశోక రెడ్డి మాత్రమే అని తెలిపారు.

## ఉపాధిలో నిలువు దోపిడీ.....

మొదటి పేజి తరువాయి

సంతకాలు చేయమని సంబంధిత టి. ఏ లను ఒత్తిడికి గురి చేయడంతో ఇతర ప్రాంతాలకు బదిలీ అయ్యారు. ఆ స్థానాలలో ఏర్పాటు చేసిన మరొకరు ఇటువంటి తప్పిదాలు చేస్తే భవిష్యత్తులో తాము ఇబ్బందులు పడతామని అంటూ ఆ స్థానం కాదని మరో ప్రాంతానికి బదిలీ అయ్యారు. అధికారి బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి నియోజకవర్గంలోని ఆ మండలం పూర్తిస్థాయిలో అబాసు పాలయింది... తగుదు నమ్మ అంటూ అధికారి మరొక ప్రాంతానికి బాధ్యతలు స్వీకరించారు. రెండ ంమండలాలలో అధికారి బాధ్యతలు స్వీకరించడంతో రెండు ప్రాంతాల సంబంధిత ఉద్యోగులు ఇటువంటిఅధికారిని ప్రభుత్వం ఎందుకు నియమించింది అంటూ వారు తలలు పట్టుకుంటున్నారు. నియోజక వర్గంలోని ఒక మండలంలో ఉపాధి హామీ పథకంలో 15 వేల మంది కూలీలుఉంటే వారికి 300 చొప్పున సంబంధిత అధికారి వారానికి వసూలు చేస్తే 45 లక్షలు పొందుతారు. ఉపాధి హామీ కూలీల పని దినం 90 రోజులు అయితే 12 వారాలకు సంబంధించి ఐదు కోట్ల పైచిలుకు ఆక్రమణలు ఒక్క మండలంలోని జరుగుతున్నాయి. అధికారి మరో అడుగు ముందుకు వేసి మరొక ప్రాంతానికి సైతం బాధ్యతలు స్వీకరించారు.తాను పొందుతున్న వాటాలలో ఇతరులకు సైతం చెల్లించుకుంటానంటూ బహిరంగంగానే ఆ అధికారి తెలియజేయడం విశేషం.గతంలో సైతం ఆ అధికారి మరుగుదొడ్ల కుంభకోణంలో సైతం పావుగా మారి ఉన్నారు. ఒక్క మండలంలోని పరిస్థితి ఈ విధంగా ఉంటే రెడు మండలాలలో ముడుపుల కుంభకోణం ఏ విధంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ఒకవైపు డిప్యూటీ సీఎం అవినీతికి ఎవరూ పాల్పడవద్దని ఆదేశాలు జారీ చేసిఉన్నారు. కానీ ఈ అధికారి మాత్రం తనకు పూర్తిస్థాయిలో మద్దతు ఉందని తాను తప్పులు చేసిన సంబంధిత ప్రభుత్వానికి చెందినవారి తోడ్పాటు లభిస్తుందని బహిరంగంగానే అంటున్నారు. అంటే ఈ అధికారి పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.మరోవైపు స్వచ్ఛందంగా పనులకు హాజరైన కూలీలు మాత్రం తాము పనులు చేసినా కూడా వారికి 300 ఎందుకు చెల్లించాలని సంబంధిత క్షేత్ర సహాయకులను ప్రశ్నిస్తున్నారు.నియోజక వర్గంలోని ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అవినీతి అవకతవగలపై జిల్లా అధికారులు దృష్టి సారించి అవినీతికి పాల్పడుతున్న ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా ప్రవర్తిస్తున్న అధికారులపై చర్యలు చేపట్టాలని సంబంధిత ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు సిబ్బందితోపాటు ప్రజలు సైతం కోరుతున్నారు...




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)